ఆదిత్య ప్రొఫెసర్ అప్పలరాజుకు డాక్టరేట్

ప్రజాశక్తి-గండేపల్లి

అప్పలరాజు

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ గ్రంధి అప్పలరాజు వివిటి ఎపి.యూనివర్సిటీ అమరావతి నుంచి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ డా.సునీల్ కుమార్ సింగ్ నేతృత్వంలో అప్పలరాజు సమర్పించిన థీసిస్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. అప్పలరాజు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల వలయంలో ఆటో నగర్

- తరచూ ముంపులో పారిశ్రామికవాడ
- మౌలిక సదుపాయాలు కరువు
- అవస్థల నడుమ షెడ్ల నిర్వహకులు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లాలో కాకినాడ రూరల్ సర్పవరంలో ఉన్న ఏకైక ఆటో నగర్ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. ఇక్కడ మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ పారిశ్రామిక వాడ పూర్తిగా జలమయం అయింది. రోజుల తరబడి వర్షపు నీరు నిల్ల ఉండిపోవడంతో మెకానిక్ పనులు నిర్వహించే యజమానులు, కార్మికులు అనేక అవస్థలు ఎదుర్కొన్నారు. వారాల తరబడి ఉపాధికి దూరంగా గడపాల్సి వచ్చింది.

సుమారు 52 ఎకరాల విస్తీర్ణంలో సర్పవరం ఆటో నగర్ విస్తరించి ఉండగా 284 ప్లాట్లు ఉన్నాయి. ఇక్కడ పలు మెకానిక్ షెడ్లు, వెల్డింగ్ షాపులు, లారీలు, వ్యాన్ల మెకానిక్, బాడీ బిల్డింగ్, కట్టర్, పెయింట్లు, టైర్ల మార్పులు, ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్లు, ప్యానెల్ బోర్డుల తయారీ తదితర పనులు చేసే పలు చిన్న పరిశ్రమలు ఉన్నాయి. కాకినాడ సిటీకి 15 కిలోమీటర్ల దూరంలో సర్పవరం శివారులో 2000 సంవత్సరంలో ఆటో నగర్ ఏర్పాటయ్యింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 10 వేలమంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఓనర్ కం వర్కర్లుగానే ఎక్కువమంది జీవనం పొందుతున్నారు.

ముంపులో ఉన్న ఆటో నగర్

మౌలిక సదుపాయాలు లేవు

ఇక్కడ రహదారులు తీవ్ర అధ్వానంగా మారాయి. వర్షం వస్తే నీరు బయటకు పోయే మార్గాలు లేక గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయి. దీంతో కార్మికులకు పూర్తిస్థాయిలో ఉపాధి దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటో నగర్ అభివద్ధికి నిధుల కొరత ఉంది. దాదాపు అన్ని రోడ్లకూ గుంతలు ఏర్పడ్డాయి. వర్షాకాలంలో రోజుల తరబడి మురుగు నీరు నిల్వ ఉండిపోతోందని, రోగాలు కూడా వస్తున్నాయని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడే ఒకే ఒక్క ఐటి పార్కు ఉంది. వర్షం వస్తే ముంపు సమస్యలు వలన ఐటి ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. రాకపోకలు సాగించేందు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

చుట్టూ నీరే

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తోడు పైనుంచి వచ్చిన వరద నీటికి ఆటోనగర్ పూర్తిగా ముంపునకు గురైంది. ఎపిఐఐసి అజమాయిషీలో నడుస్తున్న ఈ ఆటోనగర్ ఇటీవల పెద్ద ఎత్తున మునిగిపోయింది. దాదాపు 10 రోజుల పాటు ముంపు నీటిలోనే ఉంది. ఇక్కడ 8 వరకూ అంతర్గత రహదారులుండగా వీటిలో కొన్ని మోకాలి లోతు, మరికొన్ని నడుం లోతు నీట మునిగిపోయాయి. ఎటు చూసినా ముంపు నీరు ముట్టడించడంతో ఆయా యూనిట్లలో అడుగు పెట్టలేని దుస్థితి నెలకొంది. అక్కడ ఉన్న యంత్రాలతో పాటు వివిధ పరికరాలు వర్షం నీటిలో నానిపోయి మరమ్మత్తుల గురయ్యాయి. రూ.లక్షల విలువైన ఈ పరికరాలు ఇలా తరచూ వర్షపు నీటిలో ముంపునకు గురై పాడైపోతున్నాయని, అధికారులకు చెబుతున్నప్పటికీ ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదని పలువురు మెకానిక్‌లు, యజమానులు వాపోతున్నారు. పలు యంత్రాలు దెబ్బ తినడంతో కొత్తవి కొనుగోలు చేయలేక, ఉన్న వాటితో పని చేయలేక అనేకమంది కార్మికులు ఉపాధి కోల్పోతున్న పరిస్థితి ఏర్పడింది. సామర్లకోట నుంచి కాకినాడ వచ్చే గోదావరి కాలువ పొంగి పొర్లుతుండడంతో ఆటోనగర్ తరచూ ముంపునకు గురవుతోంది. ఈ కాలవ వెంబడి అనేక ఆక్రమణలు ఉన్నాయి. ఈ కారణంగానే ఆటోనగర్‌పై ప్రభావం పడుతోంది. దీనిపై ప్రభుత్వం, స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వారిపై వినిపిస్తున్నాయి.

కార్మికుల ఉపాధి దెబ్బ తీయడం సరి కాదు

కాకినాడ రూరల్ పారిశ్రామిక ప్రాంతాల్లో ఉన్న రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. నిత్యం వందల మంది కార్మికులు ఈ రోడ్లలో ప్రయాణాలు చేస్తున్నారు. ఎపిఐఐసి, ప్రభుత్వం, మండల అధికారులు, ప్రైవేట్ యాజమాన్యాలు, పరిశ్రమలు పెట్టుకోవడానికి భూములు కేటాయిస్తున్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు లాభాలు గడిస్తున్నా కార్మికులు నిరంతరం ప్రయాణించే రోడ్లు మాత్రం గుంతలుగానే ఉంటున్నాయి. ఆటో నగర్ ప్రాంతం ముంపునకు గురవుతుండడంతో కార్మికులు నెలలు తరబడి ఉపాధికి దూరమవుతున్నారు.

- టి.రాజా, సిఐటియు రూరల్ మండల కార్యదర్శి.

ముంపు సమస్యకు పరిష్కారం చూపాలి

ఇక్కడ 15 ఏళ్లుగా మెకానిక్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. వర్షాకాలం వచ్చిందంటే మాకు ఉపాధి బాగా తగ్గిపోతుంది. పారిశ్రామిక ప్రాంతం అని చెప్పుకోవడానికి తప్ప ఆశించిన స్థాయిలో మౌలిక సదుపాయాలు లేవు. ప్రధానంగా రహదారులు అధ్వానంగా మారాయి. వర్షం వచ్చిందంటే ముంపు సమస్య తీవ్రంగా వేధిస్తోంది.

- ఎ.వీరబాబు, మెకానిక్.

సమస్యలపై సెకండ్ ఎఎన్‌ఎంల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

తమ సమస్యలు పరిష్కరించాలని సెకండ్ ఎఎన్ఎంలు సోమవారం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీగా కలక్టరేట్ వద్దకు చేరుకుని గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, శ్రామిక మహిళా నాయకురాలు కృష్ణవేణి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన 2వ ఎఎన్ఎంల సమస్యలు సంవత్సరాల తరబడి పేరుకుపోయాయని, నివాసాలకు దూరంగా బదిలీ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిఒ నెం 60 ప్రకారం స్పష్టమైన ఆదేశాలు ఉన్నా తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని, తక్షణం రూ.27 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎంటిఎస్, హెచ్‌ఆర్ పాలసీ అమలు కోసం పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.సత్యకుమారి, ఎం.లీలాకుమారి, కె.రాణి, పి.మరియమ్మ, ఆర్.వెంకటలక్ష్మి, బి.వరలక్ష్మి, బి.సంధ్యా, జి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఎఎన్‌ఎంలు

ప్రతి అర్జీనీ పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం కలెక్టరేట్ వివేకానంద హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ట్రైనీ కలెక్టర్ మనీషా, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, జెడ్‌పి సిఇఒ లక్ష్మణరావు తదితరులతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. పలు అంశాలకు చెందిన మొత్తం 449 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతతో అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. తప్పనిసరిగా అర్జీలను గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి రాలేని వారు Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

పలు గ్రామాల్లో ఎంఎల్‌ఎ సత్య ప్రభ పర్యటన

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ సోమవారం పర్యటించారు. తొలుత ములగపూడిలో టిడిపి మండలాధ్యక్షులు తామరాల సత్యనారాయణ ఏర్పాటు చేసిన వన భోజనాల్లో పాల్గొన్నారు. వన భోజనాలు ప్రజల మధ్య ఐక్యతకు దోహదం చేస్తాయని ఆమె అన్నారు. ఎ.మల్లవరంలో టిడిపి యువ నాయకుడు గవిరెడ్డి గురునాథ్ స్థాపించిన మినీ రైస్ మిల్లును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీతయ్యమ్మ మహారాణి సత్రం ఛైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, పలు గ్రామాల సర్పంచులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

స్టాళ్లను పరిశీలిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

ఘనంగా ముగిసిన బిజినెస్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-కాకినాడ

జెఐసిఐ కాకినాడ యువా ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన జెకాం బిజినెస్ ఎక్స్‌పో ఘనంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. స్థానిక ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ ఎక్స్‌పోకు విశేష స్పందన లభించిందని తెలిపారు చివరి రోజు ఆదివారం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్ తదితరులు ఎక్స్‌పోను సందర్శించి స్టాళ్లను పరిశీలించారు. కాకినాడ జిల్లాలో మొదటిసారిగా 60కి పైగా విభిన్న వ్యాపార సంస్థలు పాల్గొన్న భారీ స్థాయి బిజినెస్ ఎక్స్‌పోను నిర్వహించడంతో నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పలువురు సందర్శించి ఆయా వ్యాపార సంస్థల ఉత్పత్తులు, సర్వీసులను పరిశీలించారు. సమాజ సేవా దృక్పథంతో, బాలికల విద్యాభివద్ధికి సహాయ నిధి సేకరణ కోసం ఈ ఎక్స్‌పో నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి లక్కీ డిప్ డ్రా ద్వారా ఎంపికైన విజేతలకు బహుమతులు అందించారు.

కార్టూ'నిజం'



మెడికల్ రిప్స్ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

మెడికల్ రిప్రజెంటేటివ్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న ముంబైలో, 18న ఢిల్లీలో చేపట్టిన ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఎపి మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.వెంకట్రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఉన్న కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతున్నామన్నారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్‌ను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ చేసిన తీర్మానం రద్దు చేయాలన్నారు. మందుల కంపెనీలు మెడికల్ రిప్రజెంటేటివ్స్‌పై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నాయన్నారు. ఇష్టానుసారంగా బదిలీలు చేస్తూ ఉపాధిపై దెబ్బ కొడుతున్నాయన్నారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్‌ను హైలీ స్కిల్డ్ ఎంప్లాయిస్‌గా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, నాయకులు ఎం.అప్పలస్వామి, ఎఆర్‌సి.వర్మ, కమిటీ సభ్యులు కె.రామకృష్ణ, బి.శేఖర్, ఆర్.శ్యామ్ కుమార్, కెటి.అప్పారావు, జె.రామ్మూర్తితో పాటు సిఐటియు నాయకులు మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, పలివెల వీరబాబు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు

ఎంఎస్‌ఎన్ ఛార్టీస్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కాకినాడ

ఎంఎస్ఎన్ చారిటీస్ సంస్థ విద్యా సేవ సాంస్కృతిక విలువలకు ప్రత్యేకగా నిలుస్తుందని, అలాంటి సంస్థ అభివృద్ధి కోసం ప్రతి విషయంలోనూ కృషి చేస్తామని కాకినాడ అర్బన్ ఎంఎల్‌ఎ కొండబాబు తెలిపారు. సోమవారం ఎంఎస్ఎన్ ఛారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 1986 బ్యాచ్ పూర్వ విద్యార్థి ఎస్.పాల్ అలెగ్జాండర్, సుజాత దంపతులు కంప్యూటర్లు, గ్రీన్ బోర్డులు, డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహదాత మల్లాది సత్యం లింగం నాయకర్ సేవలు అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. జగన్నాథపురం మినీ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు, దాసరి మురళీ, హెచ్‌ఎం ఎంఎస్.సుబ్రహ్మణ్యం, ఇఒ బళ్ల నీలకంఠం, ధర్మకర్తల మండలి సభ్యులు పి.శ్రీదుర్గ ప్రసాద్, ఎన్.సత్య సాయి, ఎం.చిన్ని, పి.లక్ష్మీప్రసన్న, ఎం.దుర్గాప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి.ఉషారాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.రాజశేఖర్, యాజమాన్య కమిటీ ఛైర్మన్ జి.సాయినంద్ కుమార్, వైస్ ఛైర్మన్ కె.లావణ్య, ఉపాధ్యాయులు వి.గోవింద్, జి.శ్రీనివాస్, కౌశల్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కంప్యూటర్లను అందజేస్తున్న ఎంఎల్‌ఎ వనమాడి

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-కాకినాడ

వివేకానంద పార్కులోని గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీ నుండి 20 తేదీ వరకూ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని గాంధీనగర్ శాఖా లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 14న ఈ వారోత్సవాలను పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి.నాగమణి, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున ప్రారంభిస్తారన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా 16న పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, 17న చిత్రలేఖనం, 18న వక్తృత్వం పోటీలు నిర్వహిస్తామన్నారు. 20న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు బహుమతి ప్రదానం చేస్తారని తెలిపారు.

250 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-పెదపూడి

ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కరకుదురులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్టు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించిన సర్వే ఆధారంగా కరకుదురులో కంటి సంబంధ సమస్యలు తెలుసుకుని శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కరకుదురు గ్రామ సర్పంచ్ వి.సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఎస్.నాగ తిరుపతిరావు ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వి.సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 250 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కెవిఎస్.లక్ష్మి, బిల్ కలెక్టర్ అప్పలరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి.అశ్విని, రాహుల్ పాల్గొన్నారు.



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వైసిపి ఆధ్వర్యాన సంతకాల సేకరణ

ప్రజాశక్తి-పెద్దాపురం, గొల్లప్రోలు, పిఠాపురం

వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో సోమవారం మర్లావ గ్రామంలో ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. రచ్చబండ కార్యక్రమంలో దొరబాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అట్టడుగు, పేద కుటుంబాల వారి పిల్లల కోసం వైద్య కళాశాలను స్థాపిస్తే వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మిరియాల రాజా, పెద్ది నాగేశ్వరరావు, వేమన దొరబాబు, కాతా పెద్దకాపు, శంకర్రావు, బుజ్జి, గంధం ముసలోడు, వరహాలు, నూకరాజు, నామా నాగేంద్ర, పత్తి సూరిబాబు, స్వామి పాల్గొన్నారు.

గొల్లప్రోలు వైసిపి పిఠాపురం ఇన్‌ఛార్జి వంగా గీత సోమవారం పట్టణంలోని ఇబిసి కాలనీలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలోచ జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, వైసిపి నాయకులు గంద్రేటి శ్రీరామచంద్రమూర్తి, మొగలి అయ్యారావు, అంజూరి రాంబాబు, జ్యోతుల భీముడు, గంట అప్పలస్వామి, మొగిలి దొరబాబు, మైనం రాజా, దాసం లోవరాజు, మొగలి అప్పన్న పాల్గొన్నారు.

గొల్లప్రోలులో సంతకాల సేకరిస్తున్న మాజీ ఎంపీ వంగా గీత

పిఠాపురం 12, 13 వార్డుల్లో వైసిపి పిఠాపురం ఇన్‌ఛార్జి వంగా గీత సంతకాలు సేకరణలో పాల్గొన్నారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు గండేపల్లి రామారావు, రావుల మాధవరావు, తలిశెట్టి వెంకటేశ్వరరావు, సోమరౌతు లలిత, బొజ్జ రామయ్య, బోను దేవా, కొత్తెం దత్తుడు, వజ్రపు వీరేష్, ముమ్మిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జగ్గంపేట వైసిపి కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా ఆధ్వర్యంలో సంతకాలు సేకరించారు. కరుటూరి శ్రీనివాస్, కాపవరపు ప్రసాద్, వరుపుల సూరిబాబు, మొగిలి శ్రీనివాస్, కరటూరి వీర్రాజు, భూమాడ గణపతిరావు, కాపవరపు రమణ, నక్కరాజు వీరబాబు, పాలిపిరెడ్డి సత్తిబాబు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కరప

మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు కోచ్ యు.లోవరాజు తెలిపారు. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిఠాపురంలో ఆర్ఆర్‌బి హెచ్ జూనియర్ కళాశాలలో ఆదివారం జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో కరప విద్యార్థులు బాలుర విభాగంలో బి.కుశ్వంత్, ఎం.రవికాంత్ గోల్డ్ మెడల్ సాధించగా. ఎల్.అఖిల్ కాంస్య పతకం సాధించాడు. బాలికల విభాగంలో బి.జస్మిత సిల్వర్ మెడల్ సాధించింది. యండమూరి విద్యార్థులు పి.హన్సిక, యు.విద్య, శ్రీరామ గోల్డ్ మెడల్ సాధించారు. నడకుదురు విద్యార్థులు ఎం.సాయి రఘు, ఎభార్గవ్, ఎం.మణికంఠ గోల్డ్ మెడల్ సాధించారు.

వంతెనల సామర్థ్యంపై తనిఖీలు

ప్రజాశక్తి -తాళ్లరేవు

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా వంతెనల సామర్థ్యాన్ని ఎన్‌హెచ్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. జాతీయ రహదారి 216 త్వరలో ఫోర్ లైన్స్‌కు విస్తరిస్తామని, ఈ మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌హెచ్‌ఒ ఈ వెంకటరమణ తెలిపారు. కోరంగి, మట్లపాలెం వంతెనలను హైడ్రాలిక్ యంత్రాల ద్వారా తనిఖీ చేశారు. కత్తిపూడి నుంచి ఒంగోలు వరకు ఉన్న అన్ని వంతెనలను తనిఖీ చేసి వారం రోజుల్లో ప్రభుత్వానికి రహదారి కాంట్రాక్టు బృందం నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

కోరంగి వంతెనను తనిఖీ చేస్తున్న సిబ్బంది

హుస్సేన్‌పురం వంతెన నిర్మాణానికి హామీ

ప్రజాశక్తి - సామర్లకోట

హుస్సేన్‌పురం గోదావరి కాలువపై నూతన వంతెన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్పకు సోమవారం గ్రామస్తులు వినతిపత్రం అందించారు. సోమవారం మండలంలోని అచ్చంపేటలో ఎంఎలఎను టిడిపి నాయకుడు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ చినరాజప్ప గ్రామ ప్రజల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ సమస్యకు పరిష్కారం లభించనున్నదని సంతోషం వ్యక్తం చేశారు.

ఎంఎల్‌ఎ చినరాజప్పకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

రోడ్డు సమస్యపై ఎంపీకి వినతి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రామవరం, రాజుపాలెం రోడ్డు సమస్యపై నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు సోమవారం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు విన్నవించారు. ఈ ఆర్ అండ్ బి రహదారి జగ్గంపేట, కిర్లంపూడి, పెద్దాపురం మండలాల్లోని సుమారు 20 గ్రామాలను కలుపుతుందని, గత వైసిపి ప్రభుత్వంలో మొదలు పెట్టి నేటికి నాలుగేళ్లు పూర్తయినా ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయన్నారు. గర్భిణులు, కాలేజ్ స్టూడెంట్స్, ప్రజలు ఈ రోడ్డు వెంబడి వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఎంపీని కలిసిన వారిలో ఉలిసే రాజు, మొగిలి గంగాధర్ తదితరులు ఉన్నారు.

ఎంపీకి వినతిపత్రం అందిస్తున్న జనసైనికులు

దళిత మహిళలపై దాడి చేస్తున్న నిందితులు

దళిత మహిళలపై దాడి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలో దళిత మహిళలపై పెత్తందారులు దాడి చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాలివి. మండలంలోని చేబ్రోలు ఆదర్శ కాలేజీ సమీపంలో తిరగటి కుమారికి చెందిన మూడు సెంట్ల భూమిలో సోమవారం జ్యోతుల వీరబాబు తను అనుచరులు ఐదుగురుతో కలిసి ఫెన్సింగ్ వేశారు. దీంతో ఉదయం తిరగటి కుమారి, అక్క కడారి చక్రమ్మ, బావ కడారి శ్రీను మా స్థలంలో ఫెన్సింగ్ ఎందుకు వేసారని అడగగా జ్యోతుల వీరబాబు వారి అనుచరులు ఐదుగురు కలిసి విచక్షణారహితంగా మహిళలను చూడకుండా చేతులతో కాళ్లతో ఎక్కడి పడితే అక్కడ కొడుతూ ఇనుప రాడ్లతో దాడికి ఎగబడ్డారు. ఈ దాడిలో ఇద్దరికి గాయాలయ్యాయి దీనిపై తిరగట్టి కుమారి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. మహిళలపై విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని దళిత సంఘాల నాయకులు ఖండవల్లి లోవరాజు తీవ్రంగా ఖండించారు. దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేరాలు ఘోరాలు

మహిళ మెడలో పుస్తెలతాడు అపహరణ

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని కుండలేశ్వరంలోని కుండలేశ్వరుని దేవస్థానానికి వచ్చిన ఒక యాత్రికురాలు మెడలోని ఏడు కాసుల బంగారు పుస్తెల తాడును బైక్‌పై వచ్చిన దుండగుడు లాక్కుపోయారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలం చోడవరం నుంచి కుండలేశ్వరుని దర్శనానికి 40 మంది భక్తులు ఆర్యవైశ్య సంఘం తరపున బస్సులో వచ్చారు. దర్శనం అనంతరం వారు గుడి నుంచి పుష్కర ఘాట్ వైపు నడుచుకుంటూ వస్తుండగా మోటార్ సైకిల్‌పై వచ్చిన అగంతకుడు గుళ్లపూడి రత్నకుమారి మెడలో ఉన్న ఏడు కాసుల బంగారు పుస్తెలతాడును లాక్కొని పారిపోయాడు. సంఘటనతో ఉలిక్కిపడిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. బాధితురాలు గుళ్లపూడి రత్నకుమారి, స్థానికుల నుంచి వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. ఆలయానికి వచ్చిన భక్తులను లక్ష్యంగా చేసుకుని దొంగలు ఈ దారుణానికి పాల్పడడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న బస్సు, లారీ

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో సోమవారం బస్సు, లారీ ఎదురు ఎదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. ప్రమాదానికి గురైన వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో సామర్లకోట-ప్రత్తిపాడు రహదారిలో వాహనాలు నిలిచిపోయాయి. ఎస్ఐ వి.మౌనిక సంఘటనా స్థలానికి వెళ్లి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

హత్య కేసులో జీవితఖైదు

ప్రజాశక్తి- గోకవరం

హత్య కేసులో నిందితునిపై నేరం రుజువు కావడంతో జీవితఖైదు, రూ.15వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోకవరం మండలం బాలాజీ పేటకు చెందిన విరోధి శ్రీను భార్యతో బలిజ శ్రీను వివాహేతర సంబంధం పెట్టుకున్నారు. ఈ క్రమంలో విరోధి శ్రీనును అడ్డు తొలగించాలనుకున్నాడు. 2020 డిసెంబర్ 30న తెల్లవారుజామున 5:30 గంటలకు పొలం పనులు నిమిత్తం రంప ఎర్రంపాలెం తోటలోకి తీసుకెళ్లి హత్య చేశాడు. మృతిని సోదరుడు అప్పారావు గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ చెన్నారావు కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిందితుడు బలిజ శ్రీనును అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ మేరకు ఛార్జ్ షీటు దాఖలు చేశారు. నేరం రుజుకు కావడంతో జీవితఖైదు, జరిమానా విధించారని డిఎస్‌పి శ్రీకాంత్, సిఐటి సత్యకిషోర్, ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

బైకు దహనంపై కేసు నమోదు

ప్రజాశక్తి -గోపాలపురం

బైకుకు నిప్పు దహనం చేసిన ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. గత నెల 27వ తేదీన అర్ధరాత్రి మండలంలోని కొవ్వూరుపాడు గ్రామంలో జొన్నాడ మురళి ఇంటి వద్ద ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై డీజిల్ పోసి దగ్ధం చేశారు. బైకు యజమాని దీనిపై ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టామన్నారు.

కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

కుక్కల దాడిలో గాయపడిన బాలుడు సోమవారం మృతి చెందాడు. మండలంలోని కొడవలి గ్రామానికి చెందిన కొలిపే నాగేశ్వరరావు, రత్నం కుమారుడు కులిపే భరత్ (3)ను నెల రోజుల క్రితం ఇంటి బయట ఆడుకుంటుండగా కుక్క కరిచింది. దీంతో వెంటనే ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌లో చేర్చగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రాత్రి మృతి చెందాడు.

యానాం వార్తలు

మాలధారులకు అన్నదానం చేస్తున్న మల్లాడి దంపతులు

మాలధారులకు మల్లాడి అన్నదానం

ప్రజాశక్తి - యానాం

యానాంలో పలువురు మాలధారులకు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు వారి స్వగృహం వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు, ఉదయలక్ష్మి ప్రత్యేక పూజలు చేసారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో అన్నదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



విజేతలతో సెంటర్ ఇన్‌ఛార్జి ఉదయ్ కుమార్, కోచ్ రవితేజ

ఈత పోటీల్లో యానాంకు పతకాలు

ప్రజాశక్తి - యానాం

విశాఖపట్నంలోని జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 8,9 తేదీల్లో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ టోర్నమెంట్ ఈత పోటీల్లో శాయ్ స్పోర్ట్స్ క్రీడాకారులు అత్యధిక ప్రతిభ కనబరిచి పలు పతకాలు గెలుచుకున్నట్లు సెంటర్ ఇన్‌ఛార్జి ఎస్.ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు అండర్ 14 విభాగంలో వీసం వెంకట నాగ సాయి 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో స్వర్ణం, 50 మీటర్ల ఫ్రీ స్టైల్‌లో స్వర్ణం, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో కాంస్య పతకాన్ని సాధించారన్నారు. అండర్ 19 విభాగంలో టెంక ప్రేమ్ కుమార్ 50 మీటర్లు, 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో రెండు కాంస్య పతకాలు సాధించాడన్నారు. ఈ సందర్భంగా కోచ్ గ్రంధి రవితేజను, విజయం సాధించిన వారిని అభినందించారు.

రంగవల్లి నగర్‌లో వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రామవరం రంగవల్లినగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని ఏపి రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కాలనీ వాసులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం ఈ రంగవల్లి నగర్ భూమిపై ఎన్నో పోరాటాలు చేసి, నిర్బంధాలను ఎదుర్కొని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలుగా పంచి పెట్టామన్నారు. అప్పటినుంచి మౌలిక వసతుల కోసం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు వరకు వినతి పత్రాలు అందిస్తూనే ఉన్నామన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారిన కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డాన్ శ్రీను, సత్తిబాబు, సూరిబాబు, దేవి, భవాని తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న సంఘం సభ్యులు

మొక్కలు పెంపకాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యార్ధి దశ నుంచి మొక్కలు పెంచడం అలవాటుగా మార్చుకోవాలని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్.విజయబాబు పిలుపునిచ్చారు. సంఘం సభ్యుడు పెచ్చెట్టి కృష్ణ పుట్టినరోజు పురస్కరించుకొని పలు పాఠశాలల్లో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవవైవిధ్య సమతుల్యతకు చెట్లు కీలకమన్నారు. ప్రకృతి విపత్తుల నుండి మానవాళిని కాపాడేది కేవలం చెట్లు మాత్రమేనని ప్రతి ఒక్కరూ గుర్తించి పుట్టినరోజులు, పెళ్లిరోజులు, ఇతర శుభకార్యాలకు మొక్కలు నాటడం వాటిని పెంచడం అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. గోళ్ల నాగేశ్వరరావు, అనసూరి నాగేశ్వరరావు, రౌతు సహదేవుడు, డివివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి- తాళ్లరేవు

తుపాను నేపథ్యంలో ప్రభుత్వం మంజూరు చేసిన పశువుల దాణాను సోమవారం తాళ్లరేవు పంచాయతీ రంగనాయపురం, గుత్తులవారిపాలెం, రెడ్డివారిపాలెంలో రైతులకు కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పాడి రైతులు పశువుల దాణాకు పడిన ఇబ్బందుల దృష్ట్యా ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, ఎంపీ గంటి హరీష్ మాధుర్ దాణా మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఎడి బ్రహ్మవేద, నాయకులు యనమండ్ర విజయ్‌కుమార్, గండేపల్లి శ్రీనివాస్, ప్రసాద్, బాబీ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఇ డైరెక్టర్‌గా ప్రసన్నకుమార్

ప్రజాశక్తి -కరప

కరప మండలం గొర్రిపూడికి చెందిన జనసేన సోషల్ మీడియా కార్యకర్త నల్లే ప్రసన్న కుమార్‌ను రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివద్ధి బోర్డ్ డైరెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తను గతంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేన పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగా, 2018 నుంచి రాష్ట్ర జనసేన సోషల్ మీడియా కార్యకలాపాల్లో పని చేసినట్టు తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్‌శ్రీనివాస్, రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీకి కృతజ్ఞతలు తెలిపారు.

11 నుంచి ఉప్పాడ రైల్వే గేటు మూసివేత

ప్రజాశక్తి -పిఠాపురం

పట్టణంలోని పిఠాపురం-ఉప్పాడ రైల్వే గేటును మరమ్మతుల నిమిత్తం ఈ నెల 11న మంగళవారం ఉదయం నుంచి 15వ తేదీ శనివారం సాయంత్రం వరకూ మూసివేయనున్నట్లు పిఠాపురం రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. దీని కారణంగా ఆ మార్గంలో రాకపోకలు అంతరాయం కలుగుతుందని, వాహనదారులు, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి ప్రత్నామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాలని సూచించారు.

కార్పొరేషన్ డైరెక్టర్లుగా టిడిపి నేతలు

ప్రజాశక్తి-కాకినాడ

మల్లిపూడి వీరు

సాయిబాబా

నగరానికి చెందిన ఇద్దరు టిడిపి నాయకులను రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ సిటీ టిడిపి అధ్యక్షుడు మల్లిపూడి వీరేంద్ర కుమార్(వీరు)ను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా, గదుల సాయిబాబాను రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరిని స్థానిక ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, టిడిపి నాయకులు అభినందించారు.

కాలువ వద్ద భూములను పరిశీలిస్తున్న అధికారులు

పుష్కర కాలువ భూముల పరిశీలన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మల్లవరం రోడ్డులోని పుష్కర కాలువను ఇరిగేషన్ డిఇ రఘు, ఎఇ ఎస్.అయ్యప్ప సోమవారం పరిశీలించారు. రైల్వే గేటు సమీపంలోని సుమారు 100 ఎకరాల సాగు భూమికి పుష్కర కాల్వ నీరు రావడానికి వీల్లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై జనసేన పార్టీ మర్రెడి శ్రీనివాస్ సూచనల మేరకు పుష్కర కాలువను అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పుష్కర కాలువ నీరు రోడ్డు అవతల వైపుకు మళ్లించడానికి ప్రతిపాదన సిద్ధం చేశామని అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి జయకృష్ణ రైతులు పాల్గొన్నారు.

గోశాలను తనిఖీ చేస్తున్న చైర్మన్ ఐవి.రోహిత్

రత్నగిరి గోశాలలో చైర్మన్ తనిఖీలు

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో గోసంరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలను దేవస్థానం చైర్మన్ ఐవి.రోహిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆవులకు పెట్టే దాణా, గడ్డి వంటి వివరాలను పశువైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విక్రయిస్తున్న గడ్డి, దానా డబ్బులు ఖజానాకు జమ అవుతున్నాయా లేదా పరిశీలించారు.

అందెశ్రీ మరణం తీరని లోటు

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రఖ్యాత గేయరచయిత అందెశ్రీ మరణం కళారంగానికి తీరని లోటని ప్రముఖ సినీ దర్శకులు, సకల కళా సమాఖ్య నాయకులు కె.బి.ఆనంద్ పేర్కొన్నారు. 'మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు' వంటి అజరామరమైన గీతాలను రాసిన అందెశ్రీ తెలుగు గేయరచనలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన రచించిన గీతాల్లో ఒకటి తన చేతితో రాసే అదష్టం దక్కిందని తెలిపారు.

విద్యార్థినికి జాతీయ స్థాయి గుర్తింపు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట జెడ్‌పి పాఠశాల విద్యార్థిని ఎండి.తమన్నాకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. నవంబర్ 5 నుండి 9 వరకు న్యూఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి ఎక్స్‌పో సైన్స్ విజిట్‌లో ఆమె పాల్గొని ప్రసంగించినట్టు పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి తెలిపారు. ఢిల్లీలోని రాకెట్ ఇంజనీరింగ్ కళాశాల, రక్షక్ హౌస్, రాష్ట్రపతి భవన్, నెహ్రూ ప్లానిటోరియం, నేషనల్ ఎగ్జిబిషన్, నేషనల్ మ్యూజియం వంటి ప్రముఖ ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పించారని, సైన్స్ సెమినార్‌లో తమన్నా ప్రసంగించిందని తెలిపారు.

బృందానికి వీడ్కోలు పలికిన పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరి రాజు తదితరులు

వాకర్స్ బృందానికి ఘన వీడ్కోలు

ప్రజాశక్తి - సామర్లకోట

విజయనగరానికి చెందిన అంతర్జాతీయ వాకర్స్ బృందం తిరిగి వెడుతున్న సందర్భంగా సామర్లకోట రైల్వే స్టేషన్లో ఘనంగా వీడ్కోలు పలికారు. ఎస్-ఎస్ఎస్ఎస్‌విఆర్ఎం. రాజు ఆధ్వర్యంలో 15 మంది సభ్యులతో కూడిన ఈ బృందం పర్యటన నిర్వహించింది. పర్యటన సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సతీష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు రాజు వారిని మర్యాదపూర్వకంగా కలసి స్వాగతం పలికారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

విద్యార్థి దశ నుండి బాలల్లో ఏకాగ్రత, తార్కిక ఆలోచన, సమస్య పరిష్కారం పట్ల చురుకుదనం పెంపొందించడం వల్ల విద్య, దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని డాక్టర్ జె.రాహుల్ అన్నారు. సోమవారం యుసిఎంఎఎస్ అబాకస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సభలో అబాకస్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. అనంతరం డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ 4 నుంచి 13 ఏళ్ల మధ్య వయసులైన విద్యార్థులకు ఎల్ఎస్ఆర్‌డబ్ల్యులో శిక్షణ ఇవ్వడం ద్వారా వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీనివల్ల వారిలో ఏకాగ్రత, తార్కిక ఆలోచన, సమస్యల పరిష్కారంపై వేగవంతంగా స్పందించే గుణం అలవడుతుందన్నారు.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా చల్లా లక్ష్మి

ప్రజాశక్తి-పిఠాపురం

పవన్ కల్యాణ్‌తో చల్లా లక్ష్మి

పట్టణానికి చెందిన జనసేన నేత చల్లా లక్ష్మి రాష్ట్ర కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆమె జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీ ఉమ్మడి గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ పని చేశారు. పార్టీలో కష్టపడి పని చేసినందుకు తగిన గౌరవం లభించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణానికి చెందిన జనసైనికుడు కంచర్ల భవాని శంకర్ దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

బాలిక కిడ్నాప్ కలకలం

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణంలో సోమవారం బాలిక కిడ్నాప్ ఘటన కలకలం రేపింది. స్థానిక ఐమైండ్స్ పాఠశాలలో చదువుతున్న కముజు నిషిత (10)ను గుర్తు తెలియని వ్యక్తి అపహరించినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా, ముంగండకు చెందిన బాలిక దూరపు బంధువు మట్టపర్తి మీరాసత్యమూర్తి(చంటి) బాలికను కిడ్నాప్ చేసినట్లు గుర్తించారు. చంటిపై గతంలో పలు నేరారోపణలు ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. కిడ్నాపర్ చంటి కాకినాడలోని దుకాణంలో మొబైల్ ఫోన్ కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సమయంలో ఆ బాలిక ఏడవడంతో చంటి మొబైల్ ఫోన్, సిమ్ కార్డును అక్కడే వదిలి పాపను తీసుకుని పరారైనట్లు తెలిపారు. అమలాపురం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు ప్రారంభించారు. పాపను సురక్షితంగా రక్షించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి.

వృద్ధాశ్రమ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం-సామర్లకోట రహదారిలో మహారాణి కళాశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న వృద్ధుల ఆశ్రమ నిర్మాణ పనులను ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సోమవారం పరిశీలించారు. ఈ వృద్ధాశ్రమ భవనానికి సంబంధించి రహదారులు, డ్రైన్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. వేగవంతంగా ఈ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 471 of 2025 in ARBITRATION CASE No.1111 of 2022
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) కాకినాడ-5 బ్రాంచ్ తరపున రికవరీ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ దుర్గాప్రసాద్ పి.ఎస్.ఆర్., వయస్సు 40 సం॥లు, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...**డి.హెచ్.ఆర్**
మరియు
శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ట్రాన్స్‌పోర్ట్ తరపున ప్రొప్రయిటర్ చిట్టూరి నాగరాజు అండ్ అదర్స్ ...**జె.డి.ఆర్స్**
టు
జె.డి.ఆర్-2: వాసంశెట్టి శ్రీనివాసరావు, భర్త: తాతారావు, వయస్సు: 40 సం॥లు, వ్యాపారం, డోర్ నెం.1-56, దుర్గ గుడి వద్ద, వలసపాకల, కాకినాడ, కాకినాడ జిల్లా, కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్
పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్./ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 43 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. అయిన మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. **17-11-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన, పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్, కడలి దుర్గార్జున్, పిల్లి రేవతిదేవి, అడ్వకేట్స్,
కాకినాడ మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్,
ది.11-11-2025 కాకినాడ. సెల్: 94944 85234

SUMMONS
(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE: KAKINADA
A.S.No.74 of 2025
Between :
Aradadi Suryavathi
..Appellant/Plaintiff
and
1) Pesangi Krishna Veni
2) Pesangi Padmaraju
3) Pesangi Sivamani
...Respondents/Defendants
To,
Pesangi Padmaraju, S/o. (late) Lovaraju, aged 25 years, R/o.Door No. 44-15-56, Lane of Opp. Rampam Mill, Nagarajupeta, Jaganadhapuram, Kakinada, Kakinada Urban, East Godavari District. **(Respondent No.2)**
That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **17-11-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:04-11-2025
BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

In the Court of the III Additional District Judge at Kakinada
O.S. No. 86/2018
Between:
Anupoju Satyanarayana
...Plaintiff
AND
Mathurthi Ratna Kumari & others
...Defendants
To:
D-6: Mathurthi Brahmaji, S/o. (late) Satyanarayana, R/o. Inam, Tallarevu Mandal, Kakinada District.
D-7: Mathurthi Govindamma @ Padma, W/o. (late) Vara Prasadu, House wife, Tallarevu, Tallarevu Mandal, Kakinada District.
D-10: Girijala Varalakshmi, W/o. Nageswara Rao, House wife, Tanuku, Tanuku Mandal, West Godavari District.
D-13: Pedapati Baby, W/o. Achari, House wife, Marteru, Tanuku Mandal, West Godavari District.
పై నెంబరు దావాలో 6వ, 7వ, 10వ మరియు 13వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 18-11-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
టి.వి.నరసింహారావు, అడ్వకేట్
కొత్తపేట, సెల్: 9849083925

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. కిర్లంపూడి మండలం శృంగరాయునిపాలెం గ్రామానికి చెందిన బొజ్జపు శ్రీనివాస్ ఆర్థిక సాయంతో నిర్వహించిన అన్నదానంను టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రారంభించి పేదలకు ఆహారం వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, భూపాలపట్నం ప్రసాద్, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి పాల్గొన్నారు.

ఆదిత్యలో ఇన్ఫోసిస్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గండేపల్లి

ఎపి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సౌజన్యంతో ఆదిత్య యూనివర్సిటీలో ప్రముఖ మల్టీ నేషనల్ సంస్థ ఇన్ఫోసిస్ కంపెనీ నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ఆన్‌లైన్ పరీక్షలకు మొత్తం 22 ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 2165 మంది విద్యార్థులు హాజరైనట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ప్రతినిధి డాక్టర్ డి.శ్రీనివాస్, ఇన్ఫోసిస్ కంపెనీ హెచ్ఆర్ మోహిత్, ఆదిత్య ప్లేస్‌మెంట్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

సర్టిఫికెట్ పడిపోయినది
ది. 02-11-2025న గిడ్డి ఈశ్వర్ బాబు, తండ్రి: సూర్యనారాయణ, కాట్రేనికోన మండలం, చెయ్యేరు పంచాయతికి చెందిన నేను 1994లో 10వ తరగతి పూర్తి చేసియున్నాను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము మోటారు సైకిల్‌పై ఇంటి నుండి కాట్రేనికోన సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి మార్క్ లిస్ట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. వెంటనే మార్కుల లిస్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.
ఇట్లు: **గిడ్డి ఈశ్వర్‌బాబు**
తండ్రి సూర్యనారాయణ,
చెయ్యేరు అగ్రహారం, డోర్ నెంబర్. 7-7,
గిడ్డివారి పేట, కాట్రేనికోన మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.87901 49608

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఏ.నెం.608 / 2023
ఐ.ఏ.నెం.572 / 2019
ఐ.పి.నెం.7 / 2004
పిటిషనర్స్: కొప్పన చిన రాముడు అనే బులి రామన్న (డైడ్) వగైరా
రెస్పాండెంట్స్: పిల్లా సీతాలక్ష్మి వగైరా
To:
8వ రెస్పాండెంట్:
ఎలుగుబంటి కన్నయ్యమ్మ, భర్త: సుబ్బారావు, వేమగిరి, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
పై నెంబరు ఐ.ఏ. నెం. 572/2019 లో చనిపోయిన 1వ పిటిషనర్‌నకు 2 నుండి 4 పిటిషనర్స్‌లను వారసులుగా చేర్పించమని పై నెంబరు ఐ.ఏ. నెం. 608/2023 దాఖలు చేసినందున, అందులో మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.13-11-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించడమగును.
జి.వి.ఎస్.నారాయణ
పిటిషనర్స్ తరపు అడ్వకేట్, పెద్దాపురం.
సెల్:9848064121

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఏ.నెం.609 / 2023
ఐ.ఏ.నెం.573 / 2019
ఐ.పి.నెం.7 / 2004
పిటిషనర్స్: కొప్పన చిన రాముడు అనే బులి రామన్న (డైడ్) వగైరా
రెస్పాండెంట్స్: పిల్లా సీతాలక్ష్మి వగైరా
To:
8వ రెస్పాండెంట్:
ఎలుగుబంటి కన్నయ్యమ్మ, భర్త: సుబ్బారావు, వేమగిరి, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
పై నెంబరు ఐ.ఏ. నెం. 573/2019 లో చనిపోయిన 1వ పిటిషనర్‌నకు 2 నుండి 4 పిటిషనర్స్‌లను వారసులుగా చేర్పించమని పై నెంబరు ఐ.ఏ. నెం. 609/2023 దాఖలు చేసినందున, అందులో మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.13-11-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించడమగును.
జి.వి.ఎస్.నారాయణ
పిటిషనర్స్ తరపు అడ్వకేట్, పెద్దాపురం.
సెల్:9848064121

మహారాజశ్రీ ఏజెంట్ టు గవర్నమెంట్- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వారి కోర్టు నందు
O.S. No 56 / 2020
BETWEEN:
యం.ఆర్.కె. చౌదరి ...వాది
మరియు
డి13) లక్ష్మీ సుభద్ర
డి15) యం. సురేష్ కుమార్ మరియు ఇతరులు
...ప్రతివాదిలు
TO,
డి13) లక్ష్మీ సుభద్ర, భర్త: లేటు యం. రామారావు, వయస్సు: 70 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: గన్నవరం గ్రామం, ఎటపాక మండలం, తూ.గో. జిల్లా
డి15) యం. సురేష్ కుమార్, తండ్రి: లేటు యం. రామారావు, వయస్సు: 50 సం॥లు, వృత్తి: ప్రైవేట్ సర్వీస్, నివాసం: తోటపల్లి గ్రామం, ఆధిత్య కాన్వెంట్ ఎదురు, ఎటపాక మండలం, తూ.గో. జిల్లా
వాది మీపై పైన తెలిపిన పార్టీషన్ దావా దాఖలు చేసియున్నారు. దావాపై మీకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో మీరు ది:21-11-2025 తేదీన ఉదయం 10:30 గం॥లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై అభ్యంతరములు చెప్పుకోగలరు. లేనియెడల మీ పరోక్షములో తీర్మాణం చేయబడు తుందని తెలియజేయడమైనది.
వాయిదా : 21-11-2025
//కోర్టు వారి అనుమతితో//
కొత్తగూడెం ఇట్లు
08-11-2025 **లక్కినేని సత్యనారాయణ**
న్యాయవాది, కొత్తగూడెం
సెల్: 9440144989